

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 103 | ఎడిటర్ : జి.రాజేష్ | గురువారం 9 జులై 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00




## హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు
# డైట్ ఛార్జీలు 10 శాతం పెంపు

- ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచి వర్తింపు
- హాస్టళ్లు కాదు...ఇక గురుకులాలనే నిర్మిద్దాం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు
- సంక్షేమ శాఖల విద్యాసంస్థల్లో చదివిన పూర్వ విద్యార్థుల నెట్ వర్కింగ్
- రూ.100 కోట్లతో హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల మరమ్మత్తులు
- ప్రభుత్వాల నిధులకు పీ4 అనుసంధానం
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

### ఎపిలో హాస్టల్,గురుకులాల మెస్ ఛార్జీల పెంపు
### సంక్షేమ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు నిర్ణయం

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10 శాతం పెంచాలని ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వచ్చే ఏడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సీఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుంది. దీనికి తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలి. మెరుగైన విద్య, మౌళిక సదుపాయాలతో



## కృష్ణా డెల్టాకు
# పట్టిసీమతో ఉపిరి

- పట్టిసీమ ఒట్టిసీమ అన్న జగన్ ఏం సమాధానం చెబుతారు?
- చంద్రబాబు ముందుచూపుకి నిదర్శనం పట్టిసీమ
- సూపర్ ఎల్ నినో ను సమర్ధంగా ఎదుర్కొంటాం
- పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల ద్వారా నీటి విడుదల
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

దక్షణ కొరియాలో కొనసాగుతున్న

# లోకేశ్ పర్యటన




హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సమావేశం

కుప్పంలో ఫుట్‌వేట్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమకు ఓకే

## నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్




నీట్-యూజీ పరీక్ష వివాదంపై ఇంకా కొనసాగుతుండగానే యూజీసీ-నెట్ సోషియాలజీ ప్రశ్నపత్రంపై మరోసారి లీక్ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా చేసిన ఆరోపణలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

## మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

- హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు
- వారికి జగన్ వత్తాసు పలకడం మరీ దారుణం
- మండిపడ్డ మంత్రులు ఆనం, సత్యకుమార్ యాదవ్

2లో



## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

-- ఏకంగా 1,677.12 పాయింట్లు పతనం

--దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి




## మెడికల్ విద్యార్థినులకు
# మెరుగైన వైద్య సేవలందించండి



కలుషిత ఆహారం కారణంగా రిమ్స్ మెడికల్ హాస్టల్ విద్యార్థినులు అస్వస్థత గురికావడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా తీస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్ ను, డీఎంహెచ్ వో డాక్టర్ రవి రాథోడ్ ఫోన్లో ఆదేశించారు.

వివరాలు 2లో

## ఎల్‌నినో ప్రభావంపై
# కార్యాచరణ అవసరం

- ప్రజల ప్రాణాలు, జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత
- సాగు,తాగునీటి కోసం ముందస్తు ప్రణాళిక చేపట్టాలి
- మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్

2లో



## కనీస మద్దతు ధరకు
# పొగాకు కొనాల్సిందే

- రైతుల్ని ఇబ్బంది పెట్టే కంపెనీలపై కఠిన చర్యలు
- టొబాకో బోర్డుపైనా సీఎం చంద్రబాబు అసంతృప్తి
- ఇండెంట్‌కు మించి సాగుతో ధర తగ్గిందన్న అధికారులు



అమరావతి, ఐఎన్‌బిటైమ్స్ రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలకు స్పష్టం చేశారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్నాటకలో తలెత్తని సమస్య ఏపీలో ఎందుకు ఉత్పన్నం అవుతోందని సీఎం ప్రశ్నించారు. టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందిపెట్టేలా నడుచుకుని కంపెనీలు గుడ్ విల్ పోగొట్టుకోవద్దని, కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు

మిగతా 2లో

# సమష్టికృషితోనే సర్ విజయవంతంగా కార్యక్రమంలో వచ్చే నాలుగు రోజులు చాలా కీలకం

## కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఐ ఎన్ బి టైమ్స్ పెనుగంచిప్రోలు జూలై 8: ఎన్‌టీఆర్ జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ఓటర్లకు సహాయసహకారాలు అందించడం ద్వారా ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని, కార్యక్రమంలో వచ్చే నాలుగు రోజులు చాలా కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ బుధవారం పెనుగంచిప్రోలులో పర్యటించారు. క్షేత్రస్థాయిలో సర్ కార్యకలాపాలను పరిశీలించి.. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, ఫారాల డిజిటైజేషన్ పనులపై ఆరా తీశారు. అత్యంత పారదర్శకంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బీఎల్‌వోలు అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిజిటైజేషన్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. ఇటు ఓటర్లు, అటు బీఎల్‌వోలు సహాయసహకారాలు అందించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ప్రత్యేక అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు వివిధ మార్గాల ద్వారా సర్‌పై అవగాహన కల్పించాలని, ఎన్యూమరేషన్ ఫారాలు బీఎల్‌వోలకు అందజేసేలా ప్రోత్సహించాలన్నారు.

66.16 శాతం డిజిటైజేషన్:
జిల్లాలో 11,33,618 (66.16 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. తిరువూరులో 1,67,246 (80.13 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ జరగ్గా.. విజయవాడ పశ్చిమలో 1,43,774 (55.95 శాతం), విజయవాడ సెంట్రల్ 1,61,583 (58.16 శాతం), విజయవాడ తూర్పు 1,58,759 (58.86 శాతం), మైలవరం 2,08,063 (72.96 శాతం), నందిగామ 1,49,739 (72.17 శాతం), జగ్గయ్యపేటలో 1,44,454 (69.60 శాతం) మేర ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు వివరించారు. బీఎల్‌వోలు, అధికారులు ఈసీఐ నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించేలా ఎలాంటి ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిబద్ధతతో సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో భాగస్వాములయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూ, కూకట్‌పల్లి వై జంక్షన్‌లతో పాటు గచ్చిబౌలి వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి లో పర్యటించి పరిశీలించిన జాయింట్ సీపీ సన్ ప్రీత్ సింగ్




ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 8సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ నివారణ, ట్రాఫిక్ ప్రవాహాన్ని మరింత సులభతరం చేయడం, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం లక్ష్యంగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్., బుధవారం జేఎన్‌టీయూ జంక్షన్, కూకట్‌పల్లి వై జంక్షన్‌లతో పాటు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన వాటర్ లాగింగ్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీపీ ట్రాఫిక్--2 శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., అదనపు డీసీపీ ట్రాఫిక్--2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్యలతో కలిసి జేఎన్‌టీయూ, కూకట్‌పల్లి వై జంక్షన్‌లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, వాహనాల రద్దీ, సిగ్నల్ నిర్వహణ, ట్రాఫిక్ ప్రవాహంపై సమీక్ష నిర్వహించారు. అనంతరం డీసీపీ ట్రాఫిక్--1 ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ ట్రాఫిక్--1 జి. హనుమంతరావుతో కలిసి గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌సీయూ గేట్ నెం.2, ఐఐఎల్ యూ-టర్న్ వద్ద ఉన్న ప్రధాన వాటర్ లాగింగ్ ప్రాంతాలను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న సమస్యల పరిష్కార పనులను పరిశీలించారు.
ట్రాఫిక్ రద్దీకి కారణమవుతున్న అంశాలను గుర్తించి, వాహనాల రాకపోకలు మరింత సాఫీగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జాయింట్ సీపీ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించడం, జంక్షన్‌ల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా, వర్షాకాలంలో నీటి నిల్వల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాటర్ లాగింగ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## వైయస్సార్ 77వ జయంతి...

### వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 8మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం వైయస్సార్ హెల్ప్ లైన్, వైఎస్ఆర్సిపి ఐటీ వింగ్ ఆధ్వర్యంలో కుకట్పల్లి ఆల్విన్ కాలనీ లోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే పండ్లు మధ్యాహ్నం భోజనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ హెల్ప్లైన్ వ్యవస్థాపకుడు వెంకటరెడ్డి యాక్కంటి , అధికార ప్రతినిధులు కార్మూరి వెంకట్ రెడ్డి, శ్యామల, కొండరాజు, వైయస్సార్ సిపి హైదరాబాద్ ఐటీరింగ్ అధ్యక్షుడు రోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, పెన్షన్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ద్వారా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

# మరుపు లేని జననేతకు జయంతి వేడుకలు







ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ జూలై 8:మహానేత దివంగత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నందిగామ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు పార్టీ నాయకులతో కలసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామాల లో నాయకులు ఏర్పాటు చేసిన అన్నదానా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ పేదల, బడుగుల సర్వతోముఖాభివృద్ధి కోసం రాజశేఖర్ రెడ్డి కృషి చేసారని ఆయన బాటలోనే ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి కూడా బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతకు పాటుపడ్డారని అన్నారు.రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు భవిష్యత్తు ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచాయని ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్తు వంటి ప్రజలకు ఉపయోగకరమైన పథకాలను అమలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. గండేపల్లి గ్రామంలో గ్రామ సమన్వయకర్త బెల్లంకొండ సుబ్బారావు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు విద్యార్థులకు చేసిన పలు కార్యక్రమాల గురించి వివరించారు పేద విద్యార్థులు చదువుకు ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా ఉన్నత విద్యలకు చేయూతనిచ్చారన్నారు.
అంతేకాకుండా పేద రైతులకు రుణమాఫీ,ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ ద్వారా ఆరోగ్యం చేకూరేలా చేశారన్నారు.ఈ కార్యక్రమంలో గడుపూడి సత్యనారాయణ,మట్ట శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మార్కపుడి ఏసు పాదం,తేళ్ల శ్రీనివాసరెడ్డి
,తలమాల కిషోర్,బొక్కా చిన్ని, బొక్కా శ్రీనివాసరావు, బొక్కా నాగేశ్వరరావు, కృష్ణ సాయి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన కు నివాళులర్పించారు.

## ప్రజా సమస్యకు తక్షణ స్పందన గండేపల్లి కార్యదర్శి కాశీంకు ప్రజల కృతజ్ఞతలు

### కంచికచర్ల మండలం గండేపల్లి కాలనీలో చేతిపంపు శుభ్రం.. నీరు అందుబాటులోకి



ఎన్ బి టైమ్స్ కంచికచర్ల జూలై 8 : కంచికచర్ల మండలం, గండేపల్లి ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కరించిన గండేపల్లి గ్రామ సచివాలయ కార్యదర్శి కాశీం కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వాటర్ సమస్యతో ఇబ్బంది పడుతున్న రాజ కాలనీ ప్రజలకు తక్షణమే సహాయం అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. గండేపల్లి గ్రామం రాజ కాలనీలో ఐదు రోజులకు ఒకసారి మాత్రమే కుళాయి నీరు రావడంతో ప్రజలు చేతిపంపుపై ఆధారపడుతున్నారు. అయితే ఆ చేతిపంపు చుట్టూ గడ్డి పెరిగిపోవడం, మురికి నీరు నిలిచిపోవడంతో పాములు, తేళ్లు వస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు కార్యదర్శి కాశీం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కార్యదర్శి సంబంధిత సిబ్బందితో చేతిపంపు చుట్టూ ఉన్న గడ్డిని, మురికి నీరును పూర్తిగా శుభ్రం చేయించారు. ఫలితంగా చేతిపంపు ప్రజల వినియోగానికి అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా రాజ కాలనీ ప్రజలు కార్యదర్శి కాశీం కి కృతజ్ఞతలు తెలిపారు. “ప్రజల సమస్యలపై ఇంత త్వరగా స్పందించినందుకు మీకు ధన్యవాదాలు సార్” అని అన్నారు. ప్రజా సేవయే పరమావధిగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి కాశీం లాంటి అధికారులు ఉండడం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఒమేగా అను హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం





ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల జూలై 8:విజయవాడకు చెందిన ప్రముఖ హాస్పిటల్ అను ఒమేగా వారి ఆధ్వర్యంలో నిర్వహించినఉచితవైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలుసద్వినియోగపర్చుకోవాలని నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. విజయవాడ ఒమేగా అను హాస్పటల్ వారి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలోఏర్పాటుచేసిన ఉచితమెగా వైద్య శిబిరాన్ని నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఒమేగా అను హాస్పిటల్ చేపడుతున్న ఉచిత వైద్య సేవలను ఎమ్మెల్యే ముందుగాప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్య శిబిరానికి వచ్చిన రోగులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. ఒమేగా అను హాస్పిటల్ మొబైల్ మెడికల్ వ్యాన్ ద్వారా పలు గ్రామాలలో అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్న విధానాన్ని ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ప్రశంసించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా విస్తరించాలని ఆమె ఆకాంక్షించారూ.ఈ శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులు, సాధారణ వైద్యం, ఎముకలు--కీళ్ల వ్యాధులు, మహిళల ఆరోగ్య సమస్యలు, పీసీఓడీ, సంతానలేమి తదితర విభాగాల్లో నిపుణులైన వైద్యులు 250 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను ఎమ్మెల్యే చేతులతో అందజేయడం జరిగింది. డా. గాజుల రమేష్ మాట్లాడుతూ, “నాణ్యమైన వైద్య సేవలను ప్రతి గ్రామానికి చేరవేయాలనే లక్ష్యంతో ఒమేగా అను హాస్పిటల్ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తుందని” తెలియజేస్తూఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, వైద్యులు డాక్టర్ రేవతి డాక్టర్ లక్ష్మి డాక్టర్ సుజాతమండల టిడిపి ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ జానీ నందిగామ నియోజకవర్గ ఐ టీడీపీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌చీజీచీ స్థానిక నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు మీడియా వారికిఒమేగా అను హాస్పిటల్ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.





హీరోయిన్ కృతిసనన్ సంచలన విషయాలు వెల్లడి

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ ఎలాంటిదో బాలీవుడ్ స్టార్ బ్యూటీ కృతి సనన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన సైకలాజికల్ థ్రిల్లర్ ' నేనొక్కడినే' (2014) సినిమాతోనే కృతి సనన్ వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. ఈ డెబ్యూ మూవీ జ్ఞాపకాలను పంచుకుంటూ, సినిమా ఒప్పుకునే సమయానికి తనకు తెలుగు సినిమాలపై గానీ, మహేష్ బాబు రేంజ్ ఏంటో గానీ పెద్దగా అవగాహన లేదని ఆమె చెప్పారు. తాను హిందీ సినిమాలు చూస్తూ పెరగడం వల్ల మొదట్లో మహేష్ బాబుని కలిసినప్పుడు ఒక నార్మల్ సీనియర్ నటుడిలా చాలా క్యాజువల్‌గా కలిశానని, ఆయనకున్న క్రేజ్ ఏంటో తనకు అప్పుడు తెలియదని అన్నారు. కానీ, ఎప్పుడైతే తాను '1: నేనొక్కడినే' షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టానో, ఆ తర్వాత జరిగిన భారీ ఆడియో లాంచ్ ఈవెంట్‌ను కళ్లారా చూశానో? అప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు రేంజ్, ఆయనకున్న స్టార్‌డమ్, అబిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్ ఏంటో తనకు పూర్తిగా అర్థమైందని కృతి సనన్ వివరించారు.

నటనలో ఎలాంటి ముందస్తు శిక్షణ లేకపోయినా డైరెక్టర్ సుకుమార్ తనను నమ్మి ఈ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఇచ్చారని, షూటింగ్ లోకేషన్స్ కి వచ్చే జనాల్ని, ముఖ్యంగా థియేటర్లలో జరిగిన ఆడియో ఫంక్షన్‌కు వచ్చిన ఊహించని రద్దీని చూసి తాను షాక్ అయ్యానని ఈ బాలీవుడ్ భామ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2014 జనవరిలో విడుదలైన ఈ సినిమా పరాజయం పాలవ్వగా.. ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న కృతి సనన్, తన కెరీర్ టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో ప్రారంభం కావడం ఎప్పటికీ స్పెషల్ అని సంతోషం వ్యక్తం చేశారు.

**అప్పుడు మహేశ్‌బాబు స్టార్‌డమ్ గురించి తెలియదు**

# రాకాను వదులుకున్న ప్రీతి ముకుందన్

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ చిత్రంలో నటించే అవకాశాన్ని ప్రీతి ముకుందన్ వదులుకున్నట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై అట్లీ స్పందించారు. 'హృదయం మురళి' సినిమా ట్రైలర్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. నేను ప్రీతి నటనకు పెద్ద అభిమానిని. నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాకా'లో ఒక కీలక పాత్ర కోసం మొదట ఆమెనే సంప్రదించాను. అప్పటికే ఆమె బిజీగా ఉండటంతో మాకు డేట్స్ కేటాయించలేక పోయింది. దీంతో ఈ ప్రాజెక్టును ఆమె వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ప్రీతి రిజెక్ట్ చేసిన ఈ కీలక పాత్రను మలయాళ నటి ఫెమినా జార్జ్‌కు ఆఫర్ చేసినట్లు అట్లీ స్పష్టం చేశారు. ఆ పాత్రకు సంబంధించిన వివరాలను మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉంచారు. 'కన్నప్ప'తో ఇండస్ట్రీకి పరిచయమైన ప్రీతి ముకుందన్ ఇటీవల 'బ్లాస్ట్'తో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు తమిళ రొమాంటిక్ కామెడీ 'హృదయం మురళి'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. జులై 10న విడుదల కానుంది.



# ఎమోషనల్ రొమాంటిక్ డ్రామా.. హృదయ మురళి

కోలీవుడ్ యంగ్ హీరో అథర్వ మురళి, మలయాళ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హృదయం మురళి' . ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక యువకుడి జీవితంలో ఎదురయ్యే వన్-సైడెడ్ లవ్, భావోద్వేగాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. జీవితం ముందుకు సాగుతున్నా కొన్ని జ్ఞాపకాలు, భావాలు ఎప్పటికీ చెరిగిపోవనే పాయింట్ తో ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, కాయదు లోహర్ కథానాయికలుగా నటిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఎస్ దాదాపు 22 ఏళ్ల తర్వాత మళ్లీ నటుడిగా కనిపసించడం విశేషం. అంతేకాకుండా ఈ సినిమాకు థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగులో అందిస్తుండగా, జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.




# టాక్సిక్ నుంచి తబాహీ వీడియో సాంగ్ విడుదల







NEW RELEASE

యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఆగస్టు 26న విడుదల కానుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. ఈ చిత్రంలో యశ్‌కు జోడీగా ఐదుగురు హీరోయిన్‌లు నటించిన విషయం తెలిసిందే. వీరిలో నదియా పాత్రలో కియారా అద్వాణీ కనిపించనున్నారు. యశ్ - కియారా మధ్య వచ్చే 'తబాహీ' వీడియో సాంగ్‌ను తాజాగా విడుదల చేశారు. గతంలో ఈ పాట పోస్టర్‌తో చిత్రబృందం ఆడియో విడుదల చేసింది. కొన్ని రోజులకే పాట, పోస్టర్‌పై విమర్శలు వచ్చాయి. కియారా కూడా ఈ పాటలోని బోల్డ్ సీన్స్ తగ్గించాలని రిక్వెస్ట్ చేశారంటూ వార్తలు వచ్చాయి. వీటిని ఆమె కొట్టిపారేసినప్పటికీ పాట మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా ఈ పాట పూర్తి వీడియోను టీమ్ పంచుకుంది (÷ుజీశిజీజీరతి లతిటıనీ బనీనిణ). ఇప్పటి వరకూ 'టాక్సిక్' నుంచి వచ్చిన అన్ని వీడియోల్లాగే ఇందులోనూ శృంగార సన్నివేశాలు ఉండడం మరోసారి చర్చకు దారితీస్తోంది. ఇక భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రంలో హై-ఇంపాక్ట్ యాక్షన్ అవతార్‌లో యశ్ కనిపించనుండగా.. మునుపెన్నడూ చూడని పవర్‌ఫుల్ పాత్రల్లో అందాల భామలు నయనతార, రుక్మిణి వసంత్, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ ఆకట్టుకుంటున్నారు.